Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను


చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి సెల్: 9440815774

Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 257 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :257 | ఆదివారం 14 సెప్టెంబర్ 2025 | వెల : 3 | పేజీలు : 4

# నేరాలను ఉపేక్షించకండి



- ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండండి.. అసాంఘిక శక్తులు భయప్రదాలి
- వివేకా హత్య, సింగయ్య మృతి కేస్ స్టడీలుగా చూడండి
- జిల్లా ఎస్పీలకు సీఎం చంద్రబాబు దిశా నిర్ధేశం

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ "రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలం." అని సీఎం అన్నారు. ఫ్యాక్షన్‌అణిచివేత కోసం - మిగతా3లో



## గండికోటకు అవార్డు

పురస్కారం అందుకున్న ఏపీ పర్యాటక ప్రతినిధి పద్మారాణి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, న్యూఢిల్లీ**

దేశంలోని ప్రముఖ ట్రావెల్ ట్రేడ్ షో అయిన బిజినెస్ లేజర్ ట్రావెల్ అండ్ మైస్ ఎగ్జిబిషన్– 2025లో ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఏపీలోని గండికోటకు 'మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్' అవార్డు రావడం రాష్ట్రస్థాయిని పెంచింది. వివరాల్లోకి వెళ్తే సెప్టెంబర్ 11 నుండి 13 వరకు న్యూఢిల్లీలోని యశోభూమిలో ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన - మిగతా3లో



## మన ప్రధానుల సంప్రదాయం ఇది కాదు

- మోదీ మణిపూర్ పర్యటనపై ప్రియాంక విమర్శలు
- మణిపూర్‌లో ఘర్షణలు జరిగిన రెండేళ్ల తర్వాత ప్రధాని మోదీ అక్కడ పర్యటనకు వెళ్లడం దురదృష్టకరం
- ప్రమాదాలు, విషాదాలు జరిగినప్పుడు ప్రధానులు వెంటనే అక్కడికి వెళ్లారు.
- స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి అందరు ప్రధానులు ఇదే పాటించారు.

## ఐజ్వాల్‌కు చారిత్రక దినం



- ఐజ్వాల్‌కు నేడు చారిత్రక దినం అని, రైల్వే మ్యాప్‌లో మిజోరాంలోని ఐజ్వాల్‌కు స్థానం దొరికింది
- ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ భారతదేశానిదే
- ఈశాన్య రాష్ట్రాల ఆర్థిక కారిడార్‌లో మిజోరాం కీలక పాత్ర పోషిస్తున్నది
- స్వాతంత్ర్య ఉద్యమం అయినా, జాతి నిర్మాణం అయినా, మిజోరాం ప్రజలు ఎల్లప్పుడూ సహకరించడంలో ముందున్నారు
- ప్రధాని మోదీ



## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వైసీపీ అడ్డుపడుతోంది

- కింజరాపు రామ్మోహన్ నాయుడు
- టెర్మినల్, ఏటీసీ, బిల్డింగ్స్, కనెక్టింగ్ రోడ్ల పనులు త్వరలో పూర్తవుతాయి
- 2026వ సంవత్సరం జూన్‌లో భోగాపురం ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తాం



## సొంతింటి కలను కాపాడేందుకు 'ఫండ్'

- కేంద్రానికి సుప్రీం సూచన
- దేశ పట్టణీకరణ విధానాలకు అనుగుణంగా ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేసేలా చూడాలని స్పష్టం చేసింది
- ఇళ్ల కొనుగోలుదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టుల్లో నిధులను కేటాయించాల్సిన అవసరం ఉంది

## జనసైనికులు ఆవేశాలకు లోనై ఘర్షణకు తావీయవద్దు

- "ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి
- సామాజిక మాధ్యమాల ముసుగులో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో, మరో మార్గంలోనో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు.
- కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల నైజాన్ని పదేళ్లుగా చూస్తున్నాం
- వారి ఉచ్చులో పడి, ఆవేశాలకు లోనై, ఘర్షణ వాతావారణానికి తావీయవద్దు.
- జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

రాష్ట్రంలో అభివృద్ధి దిశగా.. సంక్షేమ ఫలాలు అందిస్తూ సుపరిపాలన సాగిస్తున్న ఈ తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించే విధంగా కుట్రలు మొదలయ్యాయని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈమేరకు జనసైనికులకు పలు సూచనలు చేస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. "ఇలాంటి కుట్రలకు పాల్పడే వారి పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి. సామాజిక మాధ్యమాల ముసుగులో, యూట్యూబ్ ఛానెళ్ల పేరుతోనో, మరో మార్గంలోనో కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. కుయుక్తులతో సమాజంలో అశాంతి, అభద్రత కలిగించే వ్యక్తుల - మిగతా3లో



## ఢిల్లీలో కలకలం.. తాజ్ ప్యాలెస్ హోటల్‌కు బాంబు బెదిరింపు

- బెదిరింపు మెయిల్స్ గత రెండు రోజులుగా కలకలం
- ఢిల్లీ హైకోర్టుకు గుర్తు తెలియని వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిల్ చేశారు.
- పై రెండు ఘటనల్లో కూడా అవి ఆకతాయిలు చేసిన బెదిరింపు మెయిల్‌లు అని పోలీసుల విచారణలో తేలింది.

## ఏపీలో ఐపీఎస్‌ల బదిలీ

- 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు నియామకం
- తిరుపతి ఎస్పీగా సుబ్బరాయుడు ప్రకాశం జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు నెల్లూరు ఎస్పీగా అజిత
- అన్నమయ్య జిల్లా ఎస్పీగా ధీరజ్ సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్
- ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా




**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్లను బదిలీ చేసిన సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పుడు జిల్లాల ఎస్పీలను బదిలీ చేశారు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ఇంటలిజెన్స్ ద్వారా సమాచారం సేకరించి యువ ఐపీఎస్లకు జిల్లాలను అప్పజెప్పారు ఈనెల 15వ తారీఖున రాష్ట్ర రాజధాని అమరావతిలో అన్ని జిల్లాల ఎస్పీలు కలెక్టర్లతో ప్రభుత్వ సంక్షేమంపై ప్రభుత్వ నిర్ణయాలపై సమావేశం నిర్వహించనున్నారు ఇందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు జిల్లా కలెక్టర్లు ఎస్పీలను బదిలీ చేశారు దాంతో పాటు - మిగతా3లో




## ఓటరు సర్వేపై ఆదేశాలు.. మా అధికార పరిధిని అతిక్రమించడమే

- దేశవ్యాప్తంగా ఈ కసరత్తు చేపట్టేందుకు ఎన్నికల సంఘం సన్నద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్న వేళ కీలక పరిణామం
- దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్‌ను నిర్వహించాలని సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌కు వ్యతిరేకంగా ఎన్నికల కమిషన్ కౌంటర్ అఫిడవిట్ దాఖలు
- ప్రత్యేక ఓటరు సమగ్ర సర్వేను చేపట్టాలంటూ నిరంతరం ఆదేశాలు ఇవ్వడం.. తమ అధికార పరిధిని అతిక్రమించడమే అవుతుందంటూ ఈసీ వ్యాఖ్యా

### వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల నందు

# ప్రవేశాలకు స్పాట్ కౌన్సిలింగ్




**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13**

పుంగనూరు ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్ల కొరకు వ్యవసాయ డిప్లమా కోర్సుకు ఇప్పటికే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తు చేసుకొని టెన్త్ పాసైన లేదా ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించ నున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎం మదన్మోహన్ తెలిపారు. ఈనెల 15న కృష్ణా ఆడిటోరియం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం గుంటూరులో స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించ బడునున్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో హాజరుఅయ్యి వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల పుంగనూరులో అడ్మిషన్ పొందు వచ్చునని ఆయన వివరించారు. ఈ కోర్సు కాలవ్యవధి రెండు సంవత్సరాలని ఈ కోర్సులో పదవతరగతిలో వచ్చిన మార్పుల ఆధారంగా సీటు కేటాయించడం, జరుగుతుందన్నారు. డిప్లమా కోర్సు పూర్తయి న తర్వాత విద్యార్థులకు బిఎస్సి అగ్రికల్చర్తో పాటు ఇతర డిగ్రీ కోర్సులలో ప్రవేశం ఉపాధి అవకాశాలు ఉన్నందున విద్యార్థులు వారి తండ్రులు గుర్తించి, ఈ అవకాశాన్ని జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9381351156 9010402068 నంబర్లకు సంప్రదించాలన్నారు. లేదా www.angrau.ac.inవెబ్సైట్లో సంప్రదించాలని ఆయన కోరారు.

### ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన

## బకాయిలువెంటనే విడుదలచేయాలి : యు టి ఎఫ్



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13:**

అన్నమయ్యజిల్లా పీలేరు విద్యారంగంలో అనేక సమస్యలు పేరుకు పోయాయని వాటిని వెంటనే పరిష్కరించాలని విద్యాశాఖకు సంబంధించిన అంశాల పైన శ్రద్ధ చూపడం లేదని ఉపాధ్యాయుల పట్ల శ్రద్ధ చూపి వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు హరిబాబు తెలిపారు. ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పిఆర్సి బకాయిలు నాలుగు డీఏలు అరియర్స్ చెల్లించాలని 2022 పెట్టినటువంటి సంపాదిత సెలవు వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సదాశివ రెడ్డి,జిల్లా కార్యదర్శి ఆదినారాయణ, శివారెడ్డి, సుధాకర్ నాయుడు, అక్రమ భాష, దావుద్దీన్, సురేందర్రెడ్డి, రమణమూర్తి, శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు, సుధాకర్, వేణుగోపాల్, విశ్వనాథరెడ్డి, పాల్గొన్నారు.

# రాజనాల బండపై సత్య ప్రమాణాలు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13:**



మండలంలో సత్యప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండపై శనివారం సత్య ప్రమాణాలు జోరుగా కొనసాగించారు. ఉదయాన్నే టీటీడీ టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రధాన అర్చకుడు కృష్ణమూర్తిచే ప్రసన్నా ఆంజనేయస్వామి, లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు నిర్వహించారు. తరువాత చిత్తూరు, బంగారుపాలెం బి.కొత్తకోట నిమ్మలపల్లి మండలం బండ్లపై మొదలగు గ్రామాల నుంచి ప్రమాణాలకు హాజరు, అయినారు కొందరు ప్రమా ణాలు చేయగా మరికొందరు వాయిదా వేసుకుని వెళ్లారు, గతవారంలో ప్రమాణలు వచ్చిన వారికి ప్రమాణాలు చేయక మునుపే 50000 రూపాయలు రికవరీ అయినట్లు టెంపుల్ ఇన్స్పె క్టర్ భాను ప్రకాష్ తెలియజేశారు. ఈ క్రమంలో భక్తులు ఆలయాన్ని దర్శించి ఆంజనేయ స్వామికి పూజలు అందించారు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రొంపిచెర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా సుబ్బరాజు

**కల్లూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్13:**



పులిచెర్లమండలం రేణుమాకులపల్లి పంచాయతీ వడ్డీ పల్లికి చెందిన సుబ్బరాజును రొంపిచెర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమించారు. సుబ్బ రాజు తెలుగుదేశం పార్టీలో ఆది నుంచి కొనసాగుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. గతంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతూ పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి. వెంట నడుస్తున్నారు. ఈ సందర్భంగా సుబ్బరాజు మాట్లాడుతూ వ్యవసాయం మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలభించే విధంగా కృషి చేస్తానని. తనకు పదవి రావడానికి కారకులైన చల్లా రామ చంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే చింతల జన్మదిన వేడుకలు

**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13:**



అన్నమయ్య జిల్లా పీలేరు మాజీ శాసన సభ్యులు చింతల రామచంద్రారెడ్డి, జన్మదిన వేడుకలను వైఎస్ఆర్సిపి నాయకులు నియోజకవర్గంలో వాడవాడల పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, సుంకర చక్రధర్,మధుసూదన్ రెడ్డి, లోకనాథ్ రెడ్డి, భువనేశ్వర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి,జైపాల్ రెడ్డి,సునీల్ కుమార్ రెడ్డి, ఉదయ్, ఆనంద్, కాలనీ చిన్న భాస్కర్ రెడ్డి, వినోద్, శ్రీనివాసులు, సూరి, తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మం రక్షణం కోసం కర్ణాటక జన సైనికులు

## దీపోత్సవం - "ధర్మస్థళను రక్షించండి, సనాతన ధర్మాన్ని కాపాడండి"

**బెల్తంగిడి దక్షిణ చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13:**

"ధర్మస్థళను రక్షించండి, సనాతన ధర్మాన్ని కాపాడండి" అనే సంకల్పంతో విభిన్న ప్రాంతాల నుండి భక్తులు, ధర్మ పరిరక్షణకు అంకితమైన ప్రజలతో కలిసి అద్భుత మైన దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన 2000 మందికి పైగా ప్రజలు పాల్గొన్నారు. వారి ఉత్సాహం, భక్తి,ధర్మానికి అనురక్తత ఈ కార్యక్రమాన్ని సఫలంగా మార్చింది.పవన్ కళ్యాణ్ని ప్రశంసించిన వీరేంద్ర హెగ్గడే ఇటీవలే పవర్ స్టార్ పవన్కళ్యాణ్ గురించి ప్రశంసలు కురిపించారు. పవన్కళ్యాణ్ సనాతనధర్మం పట్ల చూపుతున్న ప్రేమ, భక్తిని ఆయన అభినందించారు. భారతీయ సాంప్రదాయ విలువల పరిరక్షణకు ఆయన కృషి నిజంగా ప్రశంసనీయం అని అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ని వ్యక్తిగతంగా కలిసే ఆసక్తి తనకు ఉందని తెలిపారు. నటుడిగా మాత్రమే కాకుండా, మంచి పరిపాలకుడిగా పవన్ కళ్యాణ్ చక్కటి గుర్తింపు పొందినట్టు చెప్పారు. ఆయన నాయకత్వంలో పార్టీ అన్ని అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించి 100% స్ట్రైక్ రేట్ను నమోదు చేసిన గొప్ప విజయాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇదేకాకుండా, పవన్కళ్యాణ్ కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్లో కూడా నిపుణులుగా ఉండటం ఆయన క్రమశిక్షణ, సమర్పణను ప్రతిబింబిస్తుందని చెప్పారు. చివరగా, పవన్కళ్యాణ్కి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరతారని, రాజకీయంగానూ సాంస్కృతికంగానూ లెజెండరీ ఎన్టీఆర్ని కూడా మించిన స్థాయికి ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షుడు చింతామణి మహేష్ నేతృత్వంలో సనాతన ధర్మ పరిరక్షణ, పవిత్ర క్షేత్రమైన ధర్మస్థలాన్ని గౌరవించడం, నిలబెట్టడం ముఖ్యంగా ఇటీవల కాలంలో ధర్మస్థలంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ కార్యక్రమాన్ని కర్ణాటక PSPK అభిమానుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మురళి గౌడ స్వాగత ప్రసంగంతో ప్రారంభిం చారు. ఆయన తన ప్రసంగంలో ధర్మస్థళ ప్రాముఖ్యతను, సనాతన ధర్మ పరిరక్షణ అవసరాన్ని స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచిన మాన్యులైన వ్యక్తులకు మన హృదయపూర్వక కృతజ్ఞతలు: వేణుగోపాల్ దేవనహళ్ళి, సీకల్ రామచంద్ర, రామలిం గప్ప, జగదీష్ (బెంగళూరు) యతీష్, శ్రీనివాసరావు, అలాగే ఈ కార్యక్రమానికి అన్నివి ధాలా సహకరించిన ధర్మస్థళ దేవాలయ పరిపాలన బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు. ఈ దీపోత్సవం కేవలం దీపాల వెలుగుతో కాదు, ధర్మం పట్ల భక్తుల హృదయాలలో కూడా వెలుగు నింపింది. భవిష్యత్తులో కూడా సనాతన ధర్మ పరిరక్ష ణ కోసం మా ప్రయత్నాలు కొనసాగుతాయి. జై సనాతన ధర్మం! ధర్మస్థళను రక్షించండి – ధర్మాన్ని కాపాడండి!





# పేదలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్





**శాంతిపురం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,సెప్టెంబర్ 13:**

శాంతిపురం మండలంలోని వివిధ పంచా యతీలకు చెందిన 38 మంది లబ్ధిదారుల కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 48,68 373 రూపాయలను ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ శనివారం శాంతి పురం మండల టిడిపి పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గం ప్రజలు ఆరోగ్యం కోసం ఆస్తులు అమ్ము కొనే పరిస్థితి రాకూడదు అనే దృఢసంకల్పంతో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా 38 మంది పేదప్రజల కుచెక్కును అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎంకె ఉ.డా చైర్మన్ డాక్టర్ సురేష్ టి.టి.డి పాలకమండలి సభ్యుడు శాంతారామ్ కుప్పం రెస్కో చైర్మన్,ప్రతాప్, రెస్కో డైరెక్టర్లు, కడ మెంబర్ సుగుణమ్మ, చంద్రకళ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ్, నాయుడు క్లస్టర్ ఇన్చార్జిలు, టిడిపి నాయకులు నందిగమ్ ఉదయ్ కుమార్, చంద్ర రమేష్, జనీ,ఆర్ఎస్ మనీ, టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శాంతిపురం మండలంలో ఉచిత వైద్య శిబిరం




**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13:**

కుప్పం కె.సి. హాస్పిటల్ ఆధ్వర్యంలో శాంతిపురం మండల పరిధిలోని పరమ హంస యోగానంద స్కూల్లో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ మంజునాథ్ నేతృత్వంలో జరిగిన ఈ శిబిరంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, ఈసీజీ వంటి ప్రాథమిక వైద్యపరీక్షలు చేసి,అవసరమైన వారికి ఉచితంగా మందులుఅందజేశారు. విద్యార్థులకు వర్షాకాలంలో సాధారణంగా వచ్చే వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా నీరు శుభ్రంగా తాగడం, ఆహార పరిశుభ్రత పాటించడం, దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ మంజునాథ్ సూచించారు. ఈ శిబిరంలో డాక్టర్ మేజర్ కొండరెడ్డి, నోమిక, హాస్పి టల్ సిబ్బంది, పాల్గొని సేవలందించారు. శిబిరంవల్ల విద్యార్థులు, సిబ్బంది, ఆరోగ్యం పై అవగాహన పెంచుకోవడంతో పాటు అవసరమైన వైద్య సహాయం పొందగలి స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు తరచూ నిర్వహించాలని కోరారు.

### పీ.ఇ.ఎస్ మెడికల్ కాలేజీచే

# ఉచిత కంటి వైద్య శిబిరం

**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13:**




లయన్స్క్లబ్ అఫ్ కుప్పం వారియర్స్, పీ ఇ.ఎస్, మెడికల్ కాలేజీచే ఉచిత కంటి చికిత్స దయా బెటిక్ శిబిరం నిర్వహించరు. దాదాపు వంద మంది ఇందులో పాల్గొన్నారు. 23 మందికి ఉచిత కంటి శాస్త్ర చికిత్సకు ఎంపిక చేసారు. అదే విధంగా శనివారం రోజు వైద్య శిబిరానికి వచ్చిన వారికీ సతీష్, కుప్పం లక్ష్మి నారాయణ హెూటల్, వారి కుటుంబ సభ్యులు భోజనాలు అందించారు. ఈ కార్యక్రమానికి లయన్స్క్లబ్ సభ్యులు జయరాంనాయుడు, డా.కృష్ణమూర్తి, డా.వరద రాజులు, సతీష్ పి ఈ ఎస్. వైద్య సిబంది పాల్గొన్నారు.

# వైభవంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**పీలేరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13:**


అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వాడ వాడలా పండగ వాతావరణంలా జరిగాయి.అందులో భాగంగా పీలేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో కూటమి శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, నల్లారి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి సింగల్ విండో అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి అమర్నాథ్ రెడ్డి లక్ష్మీకర షఫీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీలేరు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తూ, ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ అందరికి అండగా నిలిచారని అన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఏ సమస్య ఉన్న ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార మార్గానికి కృషి చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా పీలేరు నియోజకవర్గంలోనే నల్లారి కుటుంబం ఓ ప్రసిద్ధ కుటుంబమని నియోజకవర్గ అభివృద్ధికి పరుగులు పట్టిస్తూ ప్రజా సంక్షేమం కోసం కట్టుబడి ఉందని కొనియాడారు.పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో మహిళలు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేకంగా ముందు వరుసలో నిలిచారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికు ఆ కలియుగ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఎన్నో ఉన్నత పదవులు చేపట్టి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, శ్రేణులు, అనుబంధ సంఘాలు మహిళలు కార్యకర్తలు, నల్లారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

Cell: 9440352030 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం
చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



## కేంద్ర కేబినెట్ విస్తరణ ఊహాగానాలు

# ఏపీ నుంచి ఇద్దరికి ఛాన్స్



ఉపరాష్ట్రపతి ఎన్నికలు పూర్తయ్యాయి. తదుపరి బీహార్ తో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టనుంది బిజెపి. బీహార్ లో నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ, తమిళనాడులో అన్న డీఎంకేతో పొత్తు ద్వారా అధికారంలోకి రావాలని బిజెపి భావిస్తోంది. అయితే ఇప్పుడు మిత్రుల ద్వారా ముందుకెళ్లాలని చూస్తున్న బిజెపి.. కేంద్ర మంత్రివర్గాన్ని విస్తరించి మిత్రులకు పదవులు కేటాయించాలని చూస్తోంది. బీహార్లో జెడియుకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వనుంది. తమిళనాడు నుంచి బిజెపి మాజీ చీఫ్ అన్నామలైకు మంత్రి పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉంది. ఇంకోవైపు ఏపీ నుంచి ఒకరిని కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకోవాలని చూస్తోంది. అదే జరిగితే మూడు పార్టీల్లో ఎవరికి అవకాశం దక్కుతుంది అన్నది ప్రశ్నగా మిగులుతోంది.ఏపీ నుంచి ప్రస్తుతం ముగ్గురు మంత్రులు ఉన్నారు. బిజెపి నుంచి నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, తెలుగుదేశం పార్టీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. అయితే కేంద్ర మంత్రివర్గం తూర్పు సమయంలోనే జనసేనకు అవకాశం ఇచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. అప్పట్లో కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు పవన్ కళ్యాణ్ పెద్దగా సుముఖత వ్యక్తం చేయలేనట్టు తెలుస్తోంది. అయితే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్ ఇస్తే దక్కించుకోవాలని పవన్ భావిస్తున్నట్లు సమాచారం. ఆ పార్టీకి రెండుచోట్ల ఎంపీలు ఉన్నారు. మచిలీపట్నం నుంచి జనసేన తరఫున గెలిచిన బాలసౌరి సీనియర్. జనసేనకు గాని ఆ పదవి కేటాయిస్తే బాల సౌరికి అవకాశం దొరికి పరిస్థితి ఉంటుంది. లేకుంటే మాత్రం నాగబాబును కేంద్ర రాజకీయాల్లోకి పంపించాలని పవన్ భావిస్తే ఆయన మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉందితెలుగుదేశం పార్టీకి సంబంధించి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడుకేంద్రంలో కీలకమైన పౌర విమానయాన శాఖను దక్కించుకున్నారు. గుంటూరు ఎంపీ చంద్రశేఖర్ మాత్రం సహాయ మంత్రి పదవితో ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి కేటాయిస్తే మాత్రం రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎంపీకి అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఈ లెక్కన హిందూపురం, చిత్తూరు ఎంపీల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఒకవేళ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వదలుచుకుంటే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చంద్రబాబు అవకాశం ఇస్తారని తెలుస్తోంది.బిజెపికి సంబంధించి ఇప్పటికే నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు. మరోసారి బిజెపికి అవకాశం ఇవ్వాలనుకుంటే ప్రముఖంగా పురందేశ్వరి పేరు వినిపిస్తోంది. మొన్నటి వరకు ఆమె ఏపీ బీజేపీ చీఫ్ గా ఉండేవారు. కేంద్రమంత్రి పదవి కారణంగానే ఆమెను తప్పించారని అప్పట్లో ప్రచారం నడిచింది. ఒకవేళ సామాజిక సమీకరణల దృష్ట్యా పురందేశ్వరికి అవకాశం రాకుంటే మాత్రం.. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. అయితే ఏ పార్టీకి ఇస్తారో తెలియదు కానీ ఏపీ నుంచి మరో కేంద్రమంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. ఉపరాష్ట్రపతిఎన్నికలు పూర్తయ్యాయి. తదుపరి బీహార్ తో పాటు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై దృష్టి పెట్టనుంది బిజెపి. బీహార్ లో నితీష్ కుమార్ నేతృత్వంలో ఎన్డీఏ, తమిళనాడులో అన్న డీఎంకేతో పొత్తు ద్వారా అధికారంలోకి రావాలని బిజెపి భావిస్తోంది. అయితే ఇప్పుడు మిత్రుల ద్వారా ముందుకెళ్లాలని చూస్తున్న బిజెపి.. కేంద్ర మంత్రివర్గాన్ని విస్తరించి మిత్రులకు పదవులు కేటాయించాలని చూస్తోంది. బీహార్లో జెడియుకు మంత్రివర్గంలో స్థానం ఇవ్వనుంది. తమిళనాడు నుంచి బిజెపి మాజీ చీఫ్ అన్నామలైకు మంత్రి పదవి ఇచ్చేందుకు సుముఖంగా ఉంది. ఇంకోవైపు ఏపీ నుంచి ఒకరిని కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకోవాలని చూస్తోంది. అదే జరిగితే మూడు పార్టీల్లో ఎవరికి అవకాశం దక్కుతుంది అన్నది ప్రశ్నగా మిగులుతోంది.ఏపీ నుంచి ప్రస్తుతం ముగ్గురు మంత్రులు ఉన్నారు. బిజెపి నుంచి నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, తెలుగుదేశం పార్టీ నుంచి కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ ఉన్నారు. అయితే కేంద్ర మంత్రివర్గం తూర్పు సమయంలోనే జనసేనకు అవకాశం ఇచ్చారు ప్రధాని నరేంద్ర మోడీ. అప్పట్లో కేంద్ర మంత్రివర్గంలో చేరేందుకు పవన్ కళ్యాణ్ పెద్దగా సుముఖత వ్యక్తం చేయలేనట్టు తెలుస్తోంది. అయితే ఇప్పుడు మంత్రివర్గ విస్తరణలో ఛాన్స్ ఇస్తే దక్కించుకోవాలని పవన్ భావిస్తున్నట్లు సమాచారం. ఆ పార్టీకి రెండుచోట్ల ఎంపీలు ఉన్నారు. మచిలీపట్నం నుంచి జనసేన తరఫున గెలిచిన బాలసౌరి సీనియర్. జనసేనకు గాని ఆ పదవి కేటాయిస్తే బాల సౌరికి అవకాశం దొరికి పరిస్థితి ఉంటుంది. లేకుంటే మాత్రం నాగబాబును కేంద్ర రాజకీయాల్లోకి పంపించాలని పవన్ భావిస్తే ఆయన మంత్రి పదవి చేపట్టే అవకాశం ఉంది.తెలుగుదేశం పార్టీకి సంబంధించి ఇప్పటికే ఇద్దరు మంత్రులు ఉన్నారు. కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్రంలో కీలకమైన పౌర విమానయాన శాఖను దక్కించుకున్నారు. గుంటూరు ఎంపీ చంద్రశేఖర్ మాత్రం సహాయ మంత్రి పదవితో ఉన్నారు. తెలుగుదేశం పార్టీకి కేటాయిస్తే మాత్రం రాయలసీమ ప్రాంతానికి చెందిన ఎంపీకి అవకాశం ఇచ్చే పరిస్థితి కనిపిస్తోంది. ఈ లెక్కన హిందూపురం, చిత్తూరు ఎంపీల పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఒకవేళ రెడ్డి సామాజిక వర్గానికి ఇవ్వదలుచుకుంటే నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి చంద్రబాబు అవకాశం ఇస్తారని తెలుస్తోంది.బిజెపికి సంబంధించి ఇప్పటికే నరసాపురం ఎంపీ భూపతి రాజు శ్రీనివాస వర్మ కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు. మరోసారి బిజెపికి అవకాశం ఇవ్వాలనుకుంటే ప్రముఖంగా పురందేశ్వరి పేరు వినిపిస్తోంది. మొన్నటి వరకు ఆమె ఏపీ బీజేపీ చీఫ్ గా ఉండేవారు. కేంద్రమంత్రి పదవి కారణంగానే ఆమెను తప్పించారని అప్పట్లో ప్రచారం నడిచింది. ఒకవేళ సామాజిక సమీకరణల దృష్ట్యా పురందేశ్వరికి అవకాశం రాకుంటే మాత్రం.. అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ కు ఛాన్స్ ఇస్తారని తెలుస్తోంది. అయితే ఏ పార్టీకి ఇస్తారో తెలియదు కానీ ఏపీ నుంచి మరో కేంద్రమంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# లోకేష్ ఫస్ట్ టాస్క్ కంప్లీటెడ్...

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన తనయుడు లోకేశ్ కోసం రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసినట్లు స్పష్టంగా తెలుస్తుంది. చంద్రబాబు ఒక మార్గాన్ని ఏర్పరుస్తున్నట్లు కనపడుతుంది. రహదారిని ఏర్పాటు చేసి లోకేశ్ రాజకీయ ప్రయాణానికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఎక్కువగా చంద్రబాబు ఈ టర్మ్ లో కనిపిస్తుంది. గతంలో మూడు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో చంద్రబాబు నాయుడులో ఈ ఆలోచన లేదు. ఆయన మదిలోకి కూడా రాలేదు. కానీ లోకేశ్ చేతికి అందిరావడంతో తన కళ్ల ముందే కుమారుడిని అందలం ఎక్కించాలన్నది కన్నతండ్రి తాపత్రయం చంద్రబాబులో స్పష్టంగా కనిపిస్తుంది. లోకేశ్ ను ప్రజల్లోకి పంపడమే కాకుండా ఆయనకు రాజకీయాల్లో ఎత్తుపల్లాలను గురించి ప్రాక్టికల్స్ గా ఈ ఐదేళ్ల కాలం ఉపయోగించేటట్లే కనపడుతుంది. . ఇప్పటికే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల విషయంలో లోకేశ్ దే పైచేయి కనిపిస్తుంది. లోకేశ్ కు ప్రత్యేక టీం ఉంది. ఆయన పార్టీ కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షిస్తూ కార్యకర్తలతో పాటు పార్టీ నేతలను కూడా గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కార్యకర్తలలో జోష్ నింపుతూనే వారు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవసరమైన అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నారు. టీడీపీ ముఖ్య కార్యకర్త కు ఏ ఆపద వచ్చినా వెంటనే లోకేశ్ క్షణంలో సోషల్ మీడియాలో స్పందించడమే కాకుండా ఆపదలో ఉన్న వారికి వెంటనే సాయాన్ని కూడా ప్రకటిస్తున్నారు. తాను స్వయంగా ప్రకటించడమే కాకుండా స్థానిక నేతలను పురమాయించి కార్యకర్తలను ఆదుకోవాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. అప్పుడేనా? టీడీపీ మంత్రులతో కూడా... ఇక మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు టీడీపీకి చెందిన మంత్రులతో లోకేశ్ గత కొన్ని దఫాలుగా ప్రత్యేకంగా సమావేశమవుతున్నారు. వారితో మంత్రివర్గ భేటీ కంటే ముందుగా మాట్లాడుతున్నారు. ఒకరకంగా మినీ కేబినెట్ మీటింగ్ లోకేశ్ నిర్వహిస్తున్నారని పార్టీకి చెందిన నేతలే అంటున్నారు. కూటమిలోని మిత్ర పక్షాలకుచెందిన మంత్రులను ఈ సమావేశాలకు పిలవకపోయినా అత్యధిక సంఖ్యలో ఉన్న తన పార్టీకి చెందిన మంత్రులతో సమావేశమై వారికి దిశానిర్దేశం చేస్తున్నారు. ఇప్పటికైతే ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఒక క్లారిటీ మాత్రం వచ్చేసింది. లోకేశ్ నేరుగానే ఆదేశాలు జారీ చేస్తుండటంతో త్వరలోనే ఆయన అందలం ఎక్కడం ఖాయమన్న కామెంట్స్ సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి.ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ కూడా... ఇటీవల లోకేశ్ తరచూ ఢిల్లీ పర్యటనలు చేస్తుండటం, కేంద్ర మంత్రులతో సమావేశాలు, మోదీ, అమిత్ షాలతో భేటీలు వంటి వాటితో మరింతగా రాజకీయాలను అందిపుచ్చుకునేలా చంద్రబాబు నాయుడు అవకాశం కల్పిస్తున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలకు ముందు కూడా లోకేశ్ ఢిల్లీకి వెళ్లడం, పార్టీ ఎంపీలతో కలసి మాట్లాడటం వంటివి ఈ తరహాలోనివే. కార్యకర్తలకు, పార్టీ నేతలకు, మంత్రులకు, ఎంపీలకు అయితే ఒక క్లారిటీ వచ్చింది. వచ్చే ఎన్నికల వరకూ చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఆయన నాయకత్వంలోనే వెళతారంటు న్నారు. అదే వచ్చే ఎన్నికల్లో తిరిగి కూటమి ప్రభుత్వం విజయం సాధిస్తే మాత్రం ఖచ్చితంగా నారా లోకేశ్ ప్రభుత్వ పగ్గాలు చేపట్టడం ఖాయమన్న అభిప్రాయం ఇప్పుడు పార్టీలో మార్మోగుతుంది. అందుకే ఇప్పటి నుంచే టీడీపీ అంతా లోకేశ్ చుట్టూ తిరుగుతుండటానికి అదే కారణమన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి.

**లోకేష్.. ఎలా మారారు.. ఎంతలా మారారు**

మంత్రి నారా లోకేష్. ప్రతికూలతల నుంచి ఎదగాలనుకునే యువ నాయకులకు ఆయన ఒక ఆదర్శం. ఎలాంటి లోకేష్.. ఎలా మారారు.. ఎంతలా మారారు అనేది ఇప్పుడు ప్రధాన చర్చ. పప్పు అన్నవారే ఇప్పుడు పప్పులో కాలేశామని బాధపడుతున్నారు. లోకేష్ విషయంలో తప్పు చేశామని పశ్చాత్తాప పడుతున్నారు. అప్పుడెప్పుడో తండ్రి చాటు బిడ్డను చూసి.. వచ్చిరాని మాటను చూసి ఏవేవో వాగేశారు. కానీ ప్రతి మాటను, ప్రతి అడ్డంకిని గుణపాఠంగా మార్చుకున్నారు లోకేష్. నిమిషానికి నిమిషానికి.. ప్రతి గంటకు.. ప్రతి రోజుకు.. ప్రతి నెలకు.. ప్రతి ఏడాదికి తనలో ఉన్న పరిణితిని పెంచుకున్నారు లోకేష్. ఎవరైతే ఎగతాళి చేశారో? ఎవరైతే తక్కువ చేసి మాట్లాడారో? వారందరికీ తన పనితీరు ద్వారా సమాధానం చెప్పారు. తన విషయంలో దూకుడు ప్రదర్శించిన వారికి రెడ్ బుక్ పనితనం చూపించారు. అదే సమయంలో రాజకీయ పరిణితి పెంచుకున్నారు. ఎలా అయితే ప్రజల్లోకి వెళ్ళగలమో ఆలోచన చేసి అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నారు. చేసిందే చెబుతున్నారు. అనవసర వ్యాఖ్యలకు దూరంగా ఉంటున్నారు. ముఖ్యంగా ప్రజల అభిమానాన్ని పొందే మంచి పనులను ఎంచుకుంటున్నారు. రాజకీయ ప్రత్యర్థుల అంచనాలకు అందకుండా రాజకీయాలు చేస్తున్నారు.మొన్న ఆ మధ్యన దావోస్ పర్యటనకు వెళ్లారు. సీఎం చంద్రబాబు తో పాటు ఇతర మంత్రులు, అధికారుల బృందం సైతం వచ్చింది. లోకేష్ చాలామంది ఐటీ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. కానీ అదిగో పెట్టుబడులు.. ఇదిగో పెట్టుబడులు అంటూ మాత్రం ప్రకటనలు చేయలేదు. అంతకుముందే లండన్ పర్యటనకు వెళ్లారు. ప్రముఖ దిగ్గజ సంస్థల ప్రతినిధులతో చర్చలు జరిపారు. అవన్నీ సానుకూలం అని చెప్పారే కానీ.. ప్రచార ఆర్భాటం చేయలేదు. కొద్ది రోజుల కిందట సింగపూర్ వెళ్లారు. అక్కడి పారిశ్రామికవేత్తలతో సమావేశం అయ్యారు. తాము ఎందుకు వెళ్ళామో చెప్పారు కానీ.. ఇక్కడ కూడా ఎటువంటి ఆర్భాటం చేయలేదు. అయితే ప్రతిరోజు ఏదో ఒక పరిశ్రమ, సంస్థ ఏపీలో తాము పెట్టుబడులు పెడుతున్నామని చెబుతోంది. ప్రకటనలు చేస్తోంది. అలా చేస్తున్న సంస్థల ప్రతినిధులు లోకేష్ చర్చలు జరిపిన వారే. అయితే వారంతట వారు ఇప్పుడు లోకేష్ పేరు చెబుతున్నారు. ప్రజలు కూడా లోకేష్ పని తీరును మెచ్చుకుంటున్నారు.మొన్న ఆ మధ్యన ఢిల్లీ వెళ్లారు నారా లోకేష్. ప్రధాని నరేంద్ర మోడీతో సమావేశం అయ్యారు. గంట పాటు వారి సమావేశం జరిగింది. తాను ఢిల్లీ ఎందుకు వెళ్లానో లోకేష్ మీడియాకు వివరించారు కూడా. అంతకుముందు మే నెలలో కుటుంబ సమేతంగా ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీతో డిన్నర్ భేటీ చేశారు. అయితే ఇలా ప్రధాని నరేంద్ర మోడీని కలుస్తున్న క్రమంలో ఎటువంటి హడావిడి చేయడం లేదు. కేవలం తన పని తాను చేసుకుని ముందుకు సాగుతున్నారు. అయితే ఒక్కటి మాత్రం నిజం తెలుగుదేశం పార్టీని ఒంటి చేత్తో నడపగలుగుతున్నారు. ప్రభుత్వంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. కూటమి సమన్వయం లోనూ ఆయన పాత్ర కీలకం. ఇంకోవైపు రాష్ట్రానికి పెట్టుబడులు తేవడంలో కూడా కీ రోల్ ప్లే చేస్తున్నారు. అయితే ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండవచ్చని చేసి చూపిస్తున్నారు. తాజాగా నేపాల్ లో చిక్కుకున్న ఏపీ ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురాగలిగారు. కూటమికి కీలకమైన అనంతపురం సక్సెస్ సభకు సైతం దూరంగా ఉన్నారు. సచివాలయంలో ఉంటూ.. కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ.. లోకేష్ అనుసరించిన వైఖరి ఆకట్టుకుంటోంది. మొత్తానికైతే నేటి ట్రెండ్ కు తగ్గట్టు లోకేష్ రాజకీయం ఉంది. విశ్లేషకులు సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీలో ఐపీఎస్‌ల బదిలీ

-మొదటిపేజీ తరువాయి

సీనియర్ ఐఏఎస్ అధికారులను కూడా బదిలీ చేశారు వచ్చేవారం మరి కొంతమంది సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేసే అవకాశం ఉంది ఇప్పటివరకు జిల్లాలలో పని చేసిన ఎస్పీలు వారి పనితీరు ఆధారంగా బదిలీలను చేసినట్లు ప్రభుత్వ వర్గాల ద్వారా తెలిసింది కొంతమందికి మళ్లీ జిల్లా ఎస్పీలుగా అవకాశం ఇచ్చారుఏపీలో 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ డీజీపీ హరీశ్‌కుమార్ శనివారం గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. 7 జిల్లాలకు కొత్త అధికారులను నియమించగా.. మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ చేశారు. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీగా రాహుల్ మీనా, బాపట్లకు ఉమామహేశ్వర్, కృష్ణా జిల్లాకు విద్యాసాగర్ నాయుడు, నెల్లూరుకు అజితా వేజెండ్ల, తిరుపతికి సుబ్బరాయుడు, అన్నమయ్యకు ధీరజ్ కునుగిలి, వైఎస్సార్ కడపకు నచికేత్, గుంటూరుకు వకుల్ జిందాల్, నంద్యాలకు సునీల్ షెరాన్, విజయనగరంకు ఏఆర్ దామోదర్, పల్నాడుకు డి.కృష్ణారావు, ప్రకాశం జిల్లాకు హర్షవర్ధన్ రాజును సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్ కుమార్ నునియమించారు. రాబోవు రోజుల్లో మరికొంతమంది ఐపీఎస్ అధికారులు బదిలీ చేసే అవకాశం ఉంది ఇప్పుడు చాలామంది బదిలీ అయిన ఐపీఎస్ అధికారులకు ఇంకా పోస్టింగ్ ఇవ్వకపోవడంతో మరొకసారి వచ్చేవారం భారీ ఎత్తున ఐపిఎస్ అధికారులు బదిలీలు జరుగుతాయని సీనియర్ ఐపిఎస్ అధికారి అంకుశంతో అన్నారు పనితీరు ఆధారంగానే బదిలీలు జరిగాయని జిల్లాలలో గట్టిగా పనిచేసి శాంతి భద్రతలు పరిరక్షణలో శక్తివంచను లేకుండా కృషి చేసిన అధికారులకు మళ్లీ జిల్లాలకు పంపించామని సీనియర్ ఐపీఎస్ అంకుశంతో అన్నారు ఇందులో ఎటువంటి రాజకీయ జోక్యం లేదని పనితీరు ఆధారంగానే అధికారులను బదిలీ చేయడం జరిగిందని రాబోవు రోజుల్లో కూడా ఇదే విధంగా బదిలీలు ఉంటాయని అన్నారు

## నేరాలను ఉపేక్షించకండి

-మొదటిపేజీ తరువాయి

మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్ ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్ లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్‌వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు. ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటుంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలి." అని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రం బాగుంటే మనం అంతా బాగుంటాం. ఈ క్రమంలో అత్యంత ముఖ్యమైనది లా అండ్ ఆర్డర్. అందుకే సుదీర్ఘ కసరత్తు తరువాత అన్ని అంశాలు చూసి మీకు అవకాశం ఇచ్చాను. ప్రూవ్ చేసుకోండి. బెస్ట్ ఫెర్ఫామెన్స్ చూపించండి. ఆల్ ది బెస్ట్.' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## గండికోటకు అవార్డు

-మొదటిపేజీ తరువాయి

ఎగ్జిబిషన్‌లో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం సత్తా చాటింది. వ్యాపారం, విశ్రాంతి ప్రయాణం పర్యాటకంలో రాష్ట్రం తన ఉనికిని ప్రదర్శించింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో వైవిధ్య ప్రదర్శనతో రాష్ట్రం తన విశాలమైన పర్యాటక అవకాశాలను అందంగా, ఆకర్షణీయంగా ప్రదర్శించి అవార్డు సాధించింది. ఈ అవార్డును ఏపీ టూరిజం అథారిటీకి చెందిన చీఫ్ మార్కెటింగ్ అధికారిణి, కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మారాణి సీలా అందుకున్నారు. అదే విధంగా ఈవెంట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ స్టాల్ వద్ద పర్యాటక ప్రొఫెషనల్స్‌కు రాష్ట్రంలోని విభిన్న ఆకర్షణలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా వారసత్వ ప్రదేశాలు, సముద్రతీర పర్యాటక గమ్యస్థానాలు, గ్రామీణ పర్యాటకం, పర్యావరణ పర్యాటక ఆవిష్కరణల ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శన రాష్ట్రాన్ని ఆఫ్బీట్, సస్టైయినబుల్ మరియు అనుభవాత్మక పర్యాటక గమ్యస్థానంగా స్థిరపరచిందనడంలో అతిశయోక్తి లేదు. 'భారతదేశపు గ్రాండ్ కేనియన్'గా గుర్తింపు పొందిన ఏపీ లోని గండికోటకు భారత ప్రభుత్వం పర్యాటక మంత్రిత్వ శాఖ మద్దతుతో నిర్వహించిన 'రెస్పాన్సిబుల్ టూరిజం అవార్డ్స్'లో 'మోస్ట్ ప్రామిసింగ్ న్యూ డెస్టినేషన్ అవార్డు' లభించింది. ఈ అవార్డు గండికోటకు వరించడం ద్వారా అడ్వెంచర్ టూరిజం ఇష్టపడే పర్యాటకులకు ఉత్సాహం ఇస్తోంది. బీఎల్టీఎమ్ 2025లో, ఆంధ్రప్రదేశ్ టూరిజం ప్రతినిధులు ఆ2ఆ స్పీడ్ నెట్‌వర్కింగ్ సెషన్లలో పాల్గొన్నారు. తద్వారా శ్రీలంక, ఇజ్రాయెల్, సెయింట్ పీటర్స్‌బర్గ్, నార్తర్న్ యూరోప్ నుండి వచ్చిన కార్పొరేట్ బయ్యర్లు, మైస్ ప్లానర్లు, టూర్ ఆపరేటర్లు, డెస్టినేషన్ మేనేజ్మెంట్ కంపెనీలు, హాస్పిటాలిటీ బ్రాండ్స్, అంతర్జాతీయ టూరిజం బోర్డులతో పరస్పర విశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, కొత్త మైత్రీ సంబంధాలను నెలకొల్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం, గండికోట, సూర్యలంక బీచ్ తదితర ప్రదేశాల ద్వారా ప్రపంచ స్థాయి మైస్ సదుపాయాలను అభివద్ధి చేయాలని సంకల్పించింది. మొత్తంగా కాన్ఫరెన్స్‌లు, కార్పొరేట్ ఈవెంట్లు, ప్రోత్సాహక ప్యాకేజీలు వంటి వాటి ద్వారా మైస్ టూరిజం విభాగంలో అగ్రగామిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశంలో కేవలం బిజినెస్ మరియు మైస్ పర్యాటకంపై దష్టి సారించిన ప్రధాన ట్రేడ్ షో అయిన ఈవెంట్‌లో 500కిపైగా ఎగ్జిబిటర్లు, 15,000కిపైగా ప్రీ%-%క్వాలిఫైడ్ బయ్యర్లు పాల్గొన్నారు.ఫెయిర్‌ఫెస్ట్ మీడియా లిమిటెడ్ ఈ ఈవెంట్ నిర్వహించింది.. ఈ ట్రేడ్ షోలో పాల్గొనడం ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగ అవకాశాలను ప్రపంచానికి తెలిపినట్లు అయింది.

## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి వైసీపీ అడ్డుపడుతోంది..



**విజయనగరం:** భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం శరవేగంగా జరుగుతోందని, కేంద్రమంత్రిగా తాను స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇప్పటివరకూ మొత్తం 86 శాతం ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు పూర్తైనట్లు పేర్కొన్నారు. రన్ వే, ఎర్త్ వర్క్, ట్యాక్సీ స్టాండ్ల పనులు ఇప్పటికే పూర్తైనట్లు చెప్పారు. టెర్మినల్, ఏటీసీ, బిల్డింగ్స్, కనెక్టింగ్ రోడ్ల పనులు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. 2026వ సంవత్సరం జూన్‌లో భోగాపురం ఎయిర్ పోర్ట్ కార్యకలాపాలు ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఎయిర్ పోర్టుకు వచ్చేందుకు ఏడు ప్రధాన రహదారులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. విశాఖ నుంచి ఎయిర్ పోర్ట్ రాకపోకల కోసం సులభతరమైన రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. 2026 ఏప్రిల్‌లోపు ఏడు రహదారులను పూర్తి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనుసంధానంగా బీచ్ కారిడార్ పనులూ త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాల కోసం బీచ్ కారిడార్ అలైన్మెంట్ మార్చారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి వైసీపీ విషం కక్కుతోందని రామ్మోహన్ నాయుడు విమర్శించారు. వైసీపీ నేతలు పెట్టుబడిదారులను భయపెట్టి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తుంటే.. వైసీపీ అడుగడుగునా అడ్డుపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణం పూర్తికాని మెడికల్ కాలేజీల కోసం మాత్రమే పీపీపీ మోడల్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పెట్టుబడిదారులు, కూటమి నేతలపై వైసీపీ రౌడీయిజం చేస్తోందని రామ్మోహన్ నాయకుడు ధ్వజమెత్తారు.

# బిజినెస్

## తగ్గనున్న ఐఓబీ, ఐడీబీఐ బ్యాంకుల ఈఎంఐలు

ఇటీవల పలు బ్యాంకులు రుణాలపై వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. తాజాగా రెండు బ్యాంకులు తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత లెండింగ్ రేట్లను(ఎంసీఎల్ఆర్) సవరించాయి. ఐడీబీఐ బ్యాంకు శుక్రవారం (సెప్టెంబర్ 12) నుంచి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్(ఐఓబీ) సెప్టెంబర్ 15 నుంచి అమల్లోకి వచ్చేలా ఎంసీఎల్ఆర్‌ను సవరించాయి.




ఎంసీఎల్ఆర్ అనేది వినియోగదారులు తీసుకునే గృహ, వాహన, వ్యక్తిగత వంటి రిటైల్ రుణాల వడ్డీ రేట్లపై ప్రభావం చూపే ప్రామాణిక రేటు. సాధారణంగా బ్యాంకులు ఎంసీఎల్ఆర్‌ను బెంచ్‌మార్క్‌గా అమలు చేస్తాయి. ఆయా బ్యాంకుల అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, ఐఓబీ ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్‌ని 8.05 శాతం నుంచి 8 శాతానికి తగ్గించింది. రిటైల్ రుణాలపై నేరుగా ప్రభావం చూపే ఏడాది కాలవ్యవధిపై 5 బేసిస్ పాయింట్లు తగ్గి 8.85 శాతానికి సవరించింది. అలాగే, రెండేళ్ల ఎంసీఎల్ఆర్ 8.85 శాతం, మూడేళ్ల ఎంసీఎల్ఆర్‌ని 8.90 శాతానికి తగ్గించింది. ఇక, ఐడీబీఐ బ్యాంకు కూడా కూడా వివిధ కాలవ్యవధుల ఎంసీఎల్ఆర్‌ను సవరించింది. ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్‌ను 8.05 శాతానికి, నెల రోజులకు 8.20 శాతం, మూడు నెలలకు 8.50 శాతం, ఆరు నెలలకు 8.70 శాతానికి మార్పులు చేసింది. రిటైల్ రుణాలను ప్రభావితం చేసే ఏడాది కాలవ్యవధి ఉన్న ఎంసీఎల్ఆర్‌ను 8.75 శాతానికి, రెండేళ్లకు 9.30 శాతానికి, మూడేళ్లకు 9.70 శాతానికి సవరించింది.

## పెద్ద కంపెనీలకు ఐపీఓ నిబంధనలను సడలించిన సెబీ

స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ బోర్డు శుక్రవారం పలు కీలకమైన సంస్కరణలకు ఆమోదం తెలిపింది. ఐపీఓ నిబంధనలు, విదేశీ పెట్టుబడిదారులకు సరళీకృత ప్రవేశం, పబ్లిక్ ఇష్యూలలో యాంకర్ పెట్టుబడిదారుల కోసం కొత్త ఫ్రేమ్‌వర్క్ వంటి అంశాలు ఇందులో




ఉన్నాయి. సెబీ చీఫ్ తుహిన్ కాంత పాండే అధ్యక్షతన జరిగిన మూడవ బోర్డు సమావేశంలో.. పెద్ద కంపెనీలకు కనీస ఐపీఓ అవసరాలను సడలించడం, కనీస పబ్లిక్ షేర్ హోల్డింగ్ నిబంధనలను తీర్చడానికి అవి గడువును పొడిగించడం వంటి నిర్ణయాలు తీసుకున్నారు. నిబంధనల సరళీకృతం కావడం మూలంగా భారత్ పెట్టుబడుల గమ్యస్థానంగా ఇన్వెస్టర్లను ఆకర్షిస్తుందని సెబీ భావిస్తోంది. ఇదే సమయంలో గ్లోబల్ ఫండ్ల కోసం ఐపీఓలపై ఆసక్తి పెరిగేందుకు, కంపెనీల తొలి పబ్లిక్ ఆఫర్ సమయంలో యాంకర్ ఇన్వెస్టర్ల కోసం వాటాలను కేటాయించే ఫ్రేమ్‌వర్క్‌ను పునరుద్ధరించింది. అలాగే, కార్యకలాపాల పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు ఇద్దరు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల నియామకాన్ని తప్పనిసరి చేయడం ద్వారా స్టాక్ ఎక్స్ఛేంజీలు, మార్కెట్ మౌలిక సదుపాయాల సంస్థల నిర్వహణ ఫ్రేమ్‌వర్క్‌ను సరిదిద్దాలని పేర్కొంది.

# ఇంకా ట్యాక్స్ రీఫండ్ రాలేదా?

ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు ఫైల్ చేసేందుకు గడువు సమీపిస్తోంది. మరో మూడు రోజులు మాత్రమే సమయం ఉంది. సెప్టెంబర్ 15వ తేదీ వరకే గడువు ఇచ్చారు. ఇప్పటీ ఇంకా తమ రిటర్నులు ఫైల్ చేయని వారు వెంటనే పూర్తి చేయడం మంచిది. లేదంటే ఆ తర్వాత పెనాల్టీలు, వడ్డీలు చెల్లించాల్సి వస్తుంది. మరోవైపు.. ఇప్పటికే తమ రిటర్నులు ఫైల్ చేసిన వారు రీఫండ్ కోసం ఎదురుచూస్తున్నారు. గంటల వ్యవధిలోనే కొందరికి రీఫండ్ వస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. మరికొందరు మాత్రం రోజులు గడుస్తున్న తమకు రీఫండ్ రావడం లేదని చెబుతున్నారు. రీఫండ్ స్టేటస్ చూస్తే అండర్ ప్రాసెస్ అనే చూపిస్తోందని వాపోతున్నారు. మరి రీఫండ్ ఆలస్యమైతే ఏం చేయాలి? స్టేటస్ ఎలా చెక్ చేయాలి? ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడంతో పాటుగా 30 రోజుల్లోగా దానిని ఇ-వెరిఫికేషన్ పూర్తి చేయాల్సి ఉంటుంది. వెరిఫై చేస్తేనే ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం ప్రాసెస్ చేస్తుంది. విజయవంతంగా ప్రాసెస్ పూర్తయితేనే రీఫండ్ జారీ చేస్తారు. సాధారణంగా రీఫండ్ జారీ చేసేందుకు 2-5 వారాల సమయం పడుతుంది. అయితే, ఇటీవలి కాలంలో చాలా మంది ట్యాక్స్ పేయర్లకు గంటల వ్యవధిలోనే వచ్చినట్లు సమాచారం. దీంతో రోజుల తరబడి సమయం గడుస్తున్న వారు ఆందోళన చెందుతున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం అధికారిక పోర్టల్ www.incometax.gov.in పోర్టల్‌లోకి లాగిన్ అయిన తర్వాత టాప్ మెనూలోని సర్వీసెస్ సెక్షన్‌లోకి వెళ్లాలి. అందులో రీఫండ్ స్టేటస్ ఆప్షన్ కనిపిస్తుంది. దానిని ఎంచుకుని అందులో అసెస్మెంట్ ఇయర్ సెలెక్ట్ చేయాలి. అప్పుడు స్క్రీన్‌పై మీ రీఫండ్ స్టేటస్ కనిపిస్తుంది. మీ రిటర్న్ ఎప్పుడు సబ్మిట్ చేశారు? ఇ-వెరిఫికేషన్ ఎప్పుడు పూర్తి చేశారు? ప్రాసెస్ ఎన్ని రోజులు పడుతుంది, రీపండ్ ఎప్పుడు




జారీ చేశారు అనే వివరాలు కనిపిస్తాయి. ఆదాయపు పన్ను రిటర్నులు ఫైల్ చేసిన తర్వాత రీఫండ్ జారీ చేసేందుకు గల కారణాలను ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం చెబుతోంది. బ్యాంక్ అకౌంట్ ప్రీ వ్యాలిడేట్ చేయకపోవడంతో ఆలస్యం కావచ్చుంటోంది. బ్యాంక్ ఖాతాను వ్యాలిడేట్ చేశారా లేదా చెక్ చేసుకోవాలి. బ్యాంక్ ఖాతాలోని పేరు, పాన్ కార్డులోని పేరుతో సరిపోలకపోయినా రీఫండ్ ఆగిపోతుంది. ఐటీఆర్ లోని బ్యాంక్ ఖాతా మూసివేసినా, బ్యాంక్ ఐఎఫ్ఎస్సీ కోడ్ తప్పుగా ఉన్నా రీఫండ్ రాకపోవచ్చు. పాన్ కార్డు, ఆధార్‌తో లింక్ చేయని సందర్భంలోనూ రీఫండ్ ఆపేస్తారు. అలా జరిగితే ఎర్రర్ మెసేజ్ వస్తుంది. పాన్-ఆధార్ లింక్ చేయాలని సూచిస్తుంది. ఐటీఆర్ ఫైల్ చేసి ఇ-వెరిఫికేషన్ పూర్తి చేయకపోయినా రీఫండ్ రాదు. అలాగే పెద్ద మొత్తంలో రీఫండ్ జారీ చేసే సందర్భంలో ఎక్కువ తనిఖీలు నిర్వహిస్తుంటారు. కొన్ని సార్లు ఇలా కూడా ఆలస్యం కావచ్చు. ఏదేమైనా ఇ-మెయిల్ ద్వారా సమాచార నోటీసు ఇస్తారు. వాటిని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలి. ఏ నోటీసు వచ్చినా వెంటనే స్పందించాలి. అందులో సూచించిన ప్రకారం వివరాలు అందించాలి.

# ఆగష్టులో స్వల్పంగా పెరిగిన రిటైల్ ద్రవ్యోల్బణం

దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగింది. శుక్రవారం విడుదల చేసిన గణాంకా, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, ఆగస్టులో రిటైల్ ద్రవ్యోల్బణం 2.07 శాతంగా నమోదైంది. అంతకుముందు నెలలో ఇది 1.61 శాతంగా ఉంది. గతేడాది ఆగష్టులో 3.65 శాతంగా ఉంది. అయితే, ఇప్పటికీ రిటైల్ ద్రవ్యోల్బణం భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) లక్ష్యం పరిధిలోనే ఉంది. సమీక్షించిన నెలలో అధిక ద్రవ్యోల్బణానికి ప్రధానంగా కూరగాయలు, మాంసం, చేపల ధరలు పెరగడమే కారణం. వినియోగదారుల ధరల సూచీ(సీపీఐ) ద్రవ్యోల్బణంలో కీలకమైన ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం -0.69 శాతంగా ఉంది. అంతకుముందు జూలైతో పోలిస్తే ఇది 107 బేసిస్ పాయింట్లు పెరిగింది. ఇదే సమయంలో గ్రామీణ ద్రవ్యోల్బణం జూలైలో 1.18 శాతం నుంచి 1.69 శాతానికి, పట్టణ ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.47 శాతానికి పెరిగింది, అంతకుముందు జూలైలో ఇది 2.10 శాతంగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో స్వల్పంగా మెరుగుపడి ఆగస్టులో -0.70 శాతానికి చేరుకుంది. అంతకుముందు జూలైలో ఇది -1.74 శాతంగా నమోదైంది. పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఆగస్టులో -0.58 శాతానికి స్వల్పంగా పెరిగింది. ఆగష్టులో కూరగాయల ధరలు 15.92 శాతం తగ్గాయి. గత నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవడంతో ఆహార ధరలు పెరిగాయి. సెప్టెంబర్లోనూ అవే పరిస్థితులు ఉంటాయనే అంచనాల మధ్య వరి, పత్తి, సోయాబీన్, పప్పుధాన్యాల వంటి పంటలు దెబ్బతినవచ్చు.



# బీసీసీఐ అధ్యక్షుడిగా హర్భజన్ సింగ్!?

భారత క్రికెట్ నియంత్రణ మండలి అధ్యక్ష పదవి రేసులో టీమిండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. క్రిక్ బజ్ రిపోర్ట్ ప్రకారం.. బీసీసీఐ అత్యున్నత పదవికి పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ 45 ఏళ్ల హర్భజన్‌ను నామినేట్ చేసినట్లు సమాచారం. అయితే నామినేషన్ల అధికారిక జాబితా ఇక వెల్లడించలేదు. కానీ రాష్ట్ర క్రికెట్ సంఘం మద్దతు ఉన్న అభ్యర్థులు మాత్రమే బీసీసీఐ ప్రెసిడెంట్ పదవికి పోటీ చేయడానికి అర్హులు. రోజర్ బిన్నీ పదవి కాలం ముగియడంతో ప్రస్తుతం బీసీసీఐ అధ్యక్షుడి పోస్ట్ ఖాళీగా ఉంది. దీంతో ఈ నెలాఖరులో బీసీసీఐ ప్రెసిడెంట్ తో పాటు ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల అధికారి ఏకే జోటి విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 20, 21 తేదీల్లో నామినేషన్లను స్వీకరిస్తారు. అభ్యర్థులు సెప్టెంబర్ 23 వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవచ్చు. సెప్టెంబర్ 28న ఓటింగ్‌తో పాటు



లెక్కింపు కూడా జరగనుంది. అదే రోజున బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పంజాబ్ క్రికెట్ బోర్డు ప్రతినిధిగా హర్భజన్ సింగ్ పాల్గొనున్నాడు. అతడితో పాటు బెంగాల్ క్రికెట్ అసోయేషిన్ తరపున భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ సైతం ఈ భేటీకి హాజరుకానున్నారు. వీరిద్దరితో పాటు పలు రాష్ట్ర క్రికెట్ అసోషియేషన్ ప్రతినిధులు పాల్గొనున్నారు. కాగా బీసీసీఐ ప్రెసిడెంట్ రేసులో భజ్జీతో పాటు కిరణ్ మోరే పేరు కూడా వినిపిస్తోంది. ఈసారి బీసీసీఐ బాస్ పదవి వెస్ట్ జోన్ నుంచి దక్కే అవకాశముంది. కిరణ్ మోరే సౌరాష్ట్రకు చెందిన క్రికెటర్. ఇటీవలే సచిన్ టెండూల్కర్ పేరు కూడా అధ్యక్ష పదవికి వినిపించినప్పటికీ, ఆ వార్తలను ఆయన టీమ్ ఖండించింది. కానీ భజ్జీ మాత్రం ఈ వార్తలపై ఇంకా స్పందించలేదు. ఒకవేళ హర్భజన్‌సింగ్‌కే బీసీసీఐ అధ్యక్ష పదవి లభిస్తే.. ఈ బాధ్యతలు చేపట్టిన మూడో భారత క్రికెటర్‌గా నిలవనున్నాడు. ఇంతకుముందు భారత మాజీ క్రికెటర్లు సౌరవ్ గంగూలీ, రోజర్ బిన్నీ బీసీసీఐ బాస్‌గా పనిచేశారు. ఇక భారత్ తరపున 367 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన హర్భజన్, అన్ని ఫార్మాట్లలో కలిపి 700కు పైగా వికెట్లు పడగొట్టాడు. భజ్జీ ప్రస్తుతం రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతున్నాడు. 2022లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) తరపున నామనేట్ అయ్యారు.


# స్పోర్ట్స్

## కృష్ణాపురంలో మహమ్మద్ ప్రవక్త వేడుకలు



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్, సెప్టెంబర్ 13:** వి. కోట మండల పరిధిలోని కృష్ణాపురం సమీపంలోని సయ్యద్ అలీ పీరాన్ ఎడుకేషనల్, చారిటిబల్ ట్రస్ట్ లో శనివారం దారుల్ ఉలూమ్‌ఆధ్వర్యంలో అహ్లె సున్నత్ హజ్రత్ సయ్యద్ అలీ పీరాన్ ఖాదరీ వారి ఆధ్వర్యంలో మహ్మద్ ప్రవక్త 1500 వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి ప్రవక్త కు సంబంధించిన వివిధ చారిత్రక వస్తువులను సందర్శకుల కోసం దర్శనార్థం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్టీ ఎస్. ఎం. జే. జుహూరీ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతి సందేశకులు మహ్మద్ ప్రవక్త మార్గంలో పయనించేందుకు ప్రతి ముస్లిం సిద్ధంగా ఉండాలని సూచించారు. తమ ట్రస్ట్‌లో వరుసగా ఇది 19 వ సంవత్సరం చేపట్టిన కార్యక్రమాని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు కులమతాలకు అతీతంగా తరలి రావడం హర్షనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు చిత్తూరు జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రవక్త కు చెందిన ఆనవాళ్లను దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ పవిత్రమైన పర్వదినంలో సరిహద్దు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక నుండి అనేక మంది తరలి వచ్చారు. ప్రతి సంవత్సరం సమీప గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ నివాసులుతో పాటు జిల్లా పరిషత్ ముఖ్య సలహాదారు ఎస్. ఎ. గౌస్ , పలమనేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు, కార్య నిర్వాహకులు సయ్యద్ ముజాహిద్, సయ్యద్ ఇస్మాయిల్ ( వేలూరు) మౌలానా సలీముద్దీన్, నియామతుల్లా, ప్రధానోపాధ్యాయులు మహ్మద్ అలీ, ట్రస్ట్ కార్యదర్శి రియాజ్ అహ్మద్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్.. ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో గోల్డ్ కొట్టిన ఇషా సింగ్



**నింగ్‌బో:** భారత షూటర్ ఇషా సింగ్ అద్భుత ప్రదర్శన ఇచ్చింది. చైనాలోని నింగ్‌బోలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్‌కప్‌లో స్వర్ణ పతకాన్ని సాధించింది. 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ ఈవెంట్‌లో .. షూటర్ ఇషా సింగ్ గోల్డ్ మెడల్ సొంతం చేసుకున్నది. నింగ్బో ఒలింపిక్ స్పోర్ట్స్ సెంటర్‌లో జరిగిన ఈవెంట్‌లో.. హెూం ఫేవరేట్ యావో క్వియాన్‌జున్‌ను మట్టికరిపించిందామె. ఫైనల్ ఉత్కంఠభరితంగా జరిగింది. దక్షిణి కొరియాకు చెందిన క్రీడాకారిణి ఓహ్ యెజిన్ బ్రాంచ్ మెడల్ గెలుచుకున్నది. ఇషా సింగ్ 242.6 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకున్నది. గోల్డ్ మెడల్ సాధించడం సంతోషంగా ఉన్నట్లు ఇషా సింగ్ పేర్కొన్నది.

## భారత్‌తో మ్యాచ్ ముఖ్యం కాదు.. మా టార్గెట్ అదే: పాక్ ఓపెనర్




ఆసియాకప్-2025లో రసవత్తర పోరుకు సమయం అసన్నమైంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఆదివారం (సెప్టెంబర్ 14) దుబాయ్ వేదికగా భారత్-పాకిస్తాన్ జట్లు తలపడనున్నాయి. ఈ హైవోల్టేజ్ మ్యాచ్ కోసం ఇరు జట్లు అన్ని విధాల సిద్ధమైంది. ఇప్పటికే ఈ టోర్నీలో చిరకాల ప్రత్యర్థులు శుభారంభం చేశారు. టీమిండియా తమ తొలి మ్యాచ్‌లో యూఏఈను చిత్తు చేయగా.. పాక్ తమ మొదటి మ్యాచ్‌లో ఒమన్‌ను మట్టికర్పించింది. ఈ మల్టీనేషన్ టోర్నమెంట్లలో పాక్‌పై భారత్‌కు మంచి ట్రాక్ రికార్డు ఉంది. చివరగా ఈ రెండు జట్లు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ-2025లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో పాక్‌ను భారత్ చిత్తు చేసింది. ఇప్పుడు మళ్లీ ఆరు నెలలు తర్వాత దాయాదుల మధ్య క్రికెట్ సమరం జరగనుంది. ఈ మ్యాచ్‌లో కూడా పాక్‌పై పూర్తి ఆధిపత్యం చెలాయించాలని భారత్ పట్టుదలతో ఉంది. ఇక ఈ బ్లాక్ బ్లాస్టర్ మ్యాచ్‌కు ముందు పాక్ యువ ఓపెనర్ సైమ్ అయూబ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తమకు టీమిండియాపై గెలవడం ఒక్కటే ముఖ్యం కాదని, టోర్నీ విజేతగా నిలవడమే తమ లక్ష్యమని అయూబ్ చెప్పుకొచ్చాడు. "మాకు జ్ఞాపకాలు ముఖ్యం కాదు. మా దృష్టింతా ప్రస్తుతం టోర్నమెంట్‌పైనే ఉంది. ఆసియాకప్ విజేతగా మేము నిలవాలనుకుంటున్నాము. టీమిండియాతో మ్యాచ్ ఒక్కటే మాకు ముఖ్యం కాదు. ఛాంపియన్‌షిప్‌ను గెలిచేందుకు మేము ఆతృతగా ఎదురు చూస్తున్నాము" అని ఒమన్‌తో మ్యాచ్ అనంతరం అయూబ్ పేర్కొన్నాడు. కాగా ఒమన్‌తో మ్యాచ్‌లో అయూబ్ బ్యాట్‌తో విఫలమైన బంతితో సత్తా చాటాడు. రెండు కీలక వికెట్లు పడగొట్టి పసికూన పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన పాక్ నిర్ణీత 20 ఓవర్లలో వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. పాక్ బ్యాటర్లలో మొహమ్మద్ హ్యారిస్ (43 బంతుల్లో 66) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఒమన్ బౌలర్లలో షా ఫైసల్, ఆమిర్ కలీమ్ మూడేసి వికెట్లు తీయగా.. మొహమ్మద్ నదీమ్ ఒక వికెట్ తన ఖాతాలో వేసుకున్నాడు. అనంతరం లక్ష్య ఛేధనలో ఒమన్ కేవలం 67 పరుగులకే ఆలౌటైంది. ఫలితంగా 93 పరుగుల తేడాతో పాక్ విజయం సాధించింది. పాక్ బౌలర్లలో సూఫియాన్ ముకీమ్, సయీమ్ ఆయుబ్ ఫాహిమ్ అష్రాఫ్ రెండేసి వికెట్లు సాధించారు. వీరితోపాటు షాహిన్ ఆఫ్రిది, అబ్రార్ అహ్మద్ , మొహమ్మద్ నవాజ్‌తలా ఒక వికెట్ పడగొట్టారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143